

హైదరాబాద్ వార్త

# టాప్ గేరులో కారు స్పీడు



మల్కాజ్‌గిరి సీటు విషయంలో కెసిఆర్ మరోసారి నిర్ణయం తీసుకోనున్నట్లు పార్టీ వర్గాల్లో జోరుగా చర్చ నడుస్తోంది. ఒకవేళ మైనంపల్లి హనుమంతరావుపై అధికార పార్టీ బిఆర్ఎస్ వేటు వేస్తే అక్కడ ఛాన్స్ ఎవరికి? అన్నది చర్చనీయాంశంగా మారింది. మైనంపల్లిని తప్పిస్తే మంత్రి మల్లారెడ్డి అల్లుడు మర్రి రాజశేఖర్‌రెడ్డి, జిహెచ్ఎంసి డిప్యూటీ మేయర్ భర్త, తెలంగాణ ఉద్యమకారుడు మోతె శోభన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కనకారెడ్డి కోడలు, అల్వాల్ కార్పొరేటర్ విజయశాంతిలలో ఒకర్ని బరిలో దింపే యోచనలో బిఆర్ఎస్ హైకమాండ్ ఉన్నట్లు సమాచారం. ఒకవేళ సిఎం కెసిఆర్ ఈ సీటు విషయంలో మరో నిర్ణయం తీసుకుంటే వారిలో ఒకరి పేరు ప్రధానంగా తెరపైకి వచ్చే అవకాశముందని పార్టీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఇదిలా ఉంటే నాంపల్లి, గోషామహల్ సీట్లలో అభ్యర్థుల పెండింగ్ కూడా హాట్ టాపిక్‌గా మారింది. ప్రతీసారి నాంపల్లిలో అభ్యర్థిని నిలబెట్టిన బిఆర్ఎస్..ఈసారి మిత్రపక్షం ఎంఐఎం కోసమే పెండింగ్ పెట్టిందనే చర్చ కూడా రాజకీయ వర్గాల్లో జరుగుతోంది.

**గ్రేటర్‌లో వ్యూహం మార్చిన సిఎం కెసిఆర్**

**మైనంపల్లి వ్యాఖ్యలతో బలమైన అభ్యర్థి కోసం**

**గులాబీదళం వేట.. మోతె శోభన్‌రెడ్డి, మర్రి రాజశేఖర్‌రెడ్డి**

**కార్పొరేటర్ విజయశాంతిలపై దృష్టి**

హైదరాబాద్, ఆగస్టు 22 ప్రభాతవార్త : అసెంబ్లీ ఎన్నికల కోసం అధికార పార్టీ బిఆర్ఎస్ స్పీడును పెంచింది.కొన్ని చోట్ల బుజ్జగింపులు తప్పడం లేదు. మరికొన్ని చోట్ల అసంతృప్తులు, పార్టీ మార్పులాంటి వార్తలు వెలువడుతున్నాయి. అయితే సరిగ్గా టికెట్ల ప్రకటన నేపథ్యంలో మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు చేసిన వ్యాఖ్యలు గ్రేటర్ హైదరాబాద్‌లో గందరగోళానికి గురిచేస్తున్నాయి. అంతా బాగుందనుకున్న తరుణంలో మైనంపల్లి తనకు, తన కుమారుడికి సీట్లు ఇవ్వాలని, లేకపోతే ఇండిపెండెంట్‌గా నైనా బరిలో దిగుతామంటూ వ్యాఖ్యానించారు. అంతేకాకుండా మంత్రి హరీష్‌రావుపై చేసిన వ్యాఖ్యలు సైతం పార్టీలో ఆగ్రహానికి కారణమయ్యాయి. మైనంపల్లి వ్యాఖ్యలపై మంత్రి కెటిఆర్, ఎమ్మెల్సీ కవిత కూడా ఫైర్ అయ్యారు. అయితే.. మైనంపల్లి వ్యాఖ్యల అనంతరం గ్రేటర్ లో కెసిఆర్ వ్యూహం మారుతున్నట్లు పార్టీ వర్గా ల్లో చర్చ కొనసాగుతోంది. మంత్రి హరీష్‌రావుపై మైనంపల్లి వ్యాఖ్యల తరువాత బిఆర్ఎస్ యాక్షన్ ఏంటి?, పార్టీ ఏవిధంగా స్పందిస్తుంది.. అనే ఊహాగానాల మధ్య నగర పరిధిలోని సీట్ల విషయంలో కెసిఆర్ స్పెషల్ ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. అయితే, గోషామహల్‌లో బలమైన అభ్యర్థి కోసం బిఆర్ఎస్ వేట మొదలెట్టినట్టు టాక్ వినిపిస్తోంది. ఈసారి గోషామహల్లో గులాబి జెండా ఎగరడం ఖాయం అంటూ ఇప్పటికే నగర మంత్రులు ప్రకటనలు చేయడంతో.. ఏం జరుగు తుందోనన్న ఆసక్తి నెలకొంది. రాజాసింగ్ వైపు బిఆర్ఎస్ చూస్తుందా? ఇదే నియోజకవర్గానికి చెందిన ఒక బిజెపి కార్పొరేటర్‌కు గాలం వేశారనే టాక్ కూడా వినిపిస్తోంది.ఇలాంటి చర్చల మధ్య గ్రేటర్‌లో కెసిఆర్ వ్యూహం ఎలా ఉండబోతుందనేది వేచి చూడాల్సిందే.

## నేడు చంద్రయాన్-3 ల్యాండింగ్

**సాయంత్రం 6.30 నడవనున్న స్కూళ్లు**

హైదరాబాద్, ఆగస్టు 22,ప్రభాతవార్త: చంద్రయాన్ 2నేడు చంద్రుడిపై అడుగుపెట్టనుంది. ఇలాంటి అపూర్వ ఘట్టాన్ని చూసేలా విద్యాలయాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అన్ని స్కూళ్లకు విద్యాశాఖ ఆదేశించింది. దీంతో బుధవారం సాయంత్రం 5.20కి టీశాట్ ఛానల్‌లో లైవ్ టెలికాస్ట్ కానుంది. అయితే సాధారణంగా స్కూళ్లు 4.45కి ముగుస్తాయి. కానీ లైవ్ కారణంగా సాయంత్రం 6.30గంటల వరకు స్కూళ్లు తెరిచే ఉంటాయి. దేశంలోని విద్యార్థులందరూ చంద్రయాన్ సేఫ్ ల్యాండింగ్ చేసేలా అన్ని విద్యాసంస్థలు ఏర్పాట్లు చేయాలన్న ఇస్రో విజ్ఞప్తి మేరకు పాఠశాలలకు విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది.

## 200 మిలియన్ సంవత్సరాల శిలాజాలు

**నేటి నుంచి మూడు రోజులపాటు ప్రదర్శన**

హైదరాబాద్, ఆగస్టు 22,ప్రభాతవార్త: కోట్ల సంవత్సరాల క్రితం జీవించిన డైనోసర్లవంటి అరుదైన జీవులు తెలంగాణ నేలపై కూడా మనుగడ సాగించాయని పలు పరిశోధనల్లో నిరూపితమైందని, రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో లభ్యమైన శిలాజాలే (పాసిల్స్) దీనికి నిదర్శనమని ప్రముఖ శిలాజ పరిశోధకులు సునీల్ సముద్రాల తెలిపారు. గతకొన్ని సంవత్సరాలుగా తెలంగాణతో పాటు పలు రాష్ట్రాలోన్ల తను సేకరించిన విభిన్న,జంతు, వృక్ష జాతుల శిలాజాలతో నగరంలోని రవీంద్రభారతిలో బుధవారం నుంచి మూడురోజులపాటు ప్రదర్శన ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. 200మిలియన్ సంవత్సరాలకు చెందిన శిలాజాలను ప్రదర్శిస్తున్నామన్నారు.

## సాలార్‌జంగ్ మ్యూజియంలో ఫోటో ప్రదర్శన



**కార్యక్రమంలో పాల్గొన్న సాలార్‌జంగ్ మ్యూజియం డైరెక్టర్ డాక్టర్ నాగేందర్‌రెడ్డి తదితరులు**

చార్మినార్, ఆగస్టు 22 ప్రభాతవార్త : వరల్డ్ ఫోటో గ్రఫీ డే ఉత్సవాలు సందర్భంగా సాలార్‌జంగ్ మ్యూజియంలో మంగళవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక ఫోటో ప్రదర్శనను మ్యూజియం డైరెక్టర్ డాక్టర్.ఎ.నాగేందర్‌రెడ్డి ప్రారంభించారు.సాలార్‌జంగ్ మ్యూజియం,సిగ్మా అకాడమీ ఆఫ్ ఫోటో గ్రఫీ తెలంగాణ,భాగ్యనగర్ ఫోటో ఆర్ట్ క్లబ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ ప్రత్యేక ఫోటో ప్రదర్శనలో దాదాపు 425 అరుదైన చిత్రాలు ఉన్నాయి. మంగళవారం ఏర్పాటు చేసిన ఫోటో ప్రత్యేక ఫోటో ప్రదర్శన వచ్చే నెల ఎనిమిదివ తేదీ వరకు కొనసాగుతుంది. ఈ కార్యక్రమంలో దక్కన్ సోసైటీ అధ్యక్షులు వేద కుమార్,సిగ్మా అకాడమీ ఆఫ్ ఫోటో గ్రఫీ తెలంగాణ చైర్మన్ ఎంసి శేఖర్,ప్రధాన కార్యదర్శి జనార్దన్ కొరెముల్లా, వీరేందర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## వెనుకబడ్డ సంచార జాతులకు 4శాతం రిజర్వేషన్లు కేటాయించాలి



**సిఎం కెసిఆర్‌కు వినతి పత్రాన్ని అందజేస్తున్న నిమ్మల వీరన్న. చిత్రంలో మంత్రి జగదీశ్వర్‌రెడ్డి**

సైఫాబాద్, ఆగస్టు 22 ప్రభాతవార్త: అన్ని రంగాలలో వెనుకబడి దుర్భరదారి ద్ర్య జీవితాన్ని గడుపుతున్న సంచార జాతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని ఎంబిసి సంచార జాతుల సమితి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు మంగళవారం సమితి రాష్ట్ర అధ్యక్షుడు నిమ్మల వీరన్న సిఎం కెసిఆర్‌కు వినతి పత్రాన్ని సమర్పించి మాట్లాడారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 77 సంవత్సరాలు గడిచినప్పటికి సంచార జాతులు ఇంకా యాచక వృత్తిలోనే ఉన్నారని, విద్యా, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ రంగాలలో ఎంతో వెనుకబడి ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వీరికి ప్రత్యేకంగా 4 శాతం రిజర్వేషన్‌లు కేటాయించాలని, ప్రభుత్వం సంక్షేమ పథకాలను వర్తింపజేయాలని, నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించాలని, కాంట్రాక్ట్ పనుల్లో భాగస్వామ్యం కల్పించాలని ఆయన సిఎంకు విజ్ఞప్తి చేశారు.

## బైక్‌ను ఢీకొట్టిన రెడీమిక్స్ లారీ.. వ్యక్తి మృతి

దుండిగల్, ఆగస్టు 22 ప్రభాతవార్త: నిర్లక్ష్యంగా దూసుకువచ్చిన లారీ బైక్‌ను వెనుక నుండి ఢీకొట్టింది. ఈప్రమాదంలో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందగా మరొకరు గాయాలపాలైయ్యారు. దుండిగల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..సంగారెడ్డి జిల్లా, నారాయణఖేడ్ మండలం, నర్సాపూర్ గ్రామానికి చెందిన పుప్పాల రాములు(40), యశోద దంపతులు జీవనోపాధి కోసం నగరానికి వలస వచ్చి బాచుపల్లిలో నివాసం ఉంటున్నారు. రాములు సోమవారం సూరారంలోని తన బంధువుల ఇంటికి వెళ్ళాడు. సాయంత్రం 6:30గంల సమయంలో సోదరుడు మైసయ్య తన బైక్(టిఎస్15ఇవై2226)పై రాములు ఎక్కించుకొని బాచుపల్లిలో దింపేందుకు బయలుదేరాడు. ఈక్రమంలో భౌరంపేట పరిధిలోని కోకాకోలా కంపెనీ సమీపంలోకి చేరుకోగానే వెనుక నుండి వేగంగా దూసుకువచ్చిన రెడీమిక్స్‌లారీ(టిఎస్08యుఎఫ్9884) వారి బైక్‌ను బలంగా ఢీకొట్టింది. ఈప్రమాదంలో వెనుకాల కూర్చున్న రాములు తల, కాళ్ళు, చేతులకు గాయాలై తీవ్రరక్తస్రావం కావడంతో అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. బైక్ నడుపుతున్న మైసమ్మ గాయాలతో బయటపడ్డాడు. మృతుడి బార్య ఇచ్చిన ఫిర్యాదు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## సికింద్రాబాద్ అసెంబ్లీ అభివృద్ధికి నిరంతరం కృషి : పద్మారావు గౌడ్



**ఈస్ట్ మారేడ్‌పల్లిలో రూ.19 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్, కంటోన్మెంట్ ఇన్‌ఛార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి, కార్పోరేటర్లు కొంతం దీపిక, లింగాని ప్రసన్న**

అడ్డగుట్ట, ఆగస్టు 22 ప్రభాతవార్త: సికింద్రాబాద్,కంటోన్మెంట్ నియోజకవర్గాల అభివృద్ధికి నిరంతరం పనిచేస్తున్నామని అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ టి.పద్మారావు గౌడ్ తెలిపారు. ఈస్ట్ మారేడ్‌పల్లిలో రూ.9 లక్షలతో సివరేజ్ లైన్, సేవా మండలి సొసైటీ, ఏసీ.ఎస్. నగర్‌లలో రూ.10 లక్షల వ్యయంతో సీసీరోడ్డు నిర్మాణం పనులను కంటోన్మెంట్ బిఆర్ఎస్ ఇన్‌ఛార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి, మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక, అడ్డగుట్ట డివిజన్ కార్పోరేటర్ లింగాని ప్రసన్న శ్రీనివాస్‌లతో కలిసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే తెలంగాణ రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ డైరెక్టర్ లింగాని శ్రీని వాస్, బిఆర్ఎస్ యువ నేతలు రామేశ్వర్ గౌడ్, కిషోర్ గౌడ్, నాయ కులు నక్క మధు పెండెం మనోహర్, వై.సత్తయ్య గౌడ్, బి.హ న్మంత్ గౌడ్, తాటి పాముల మధు గౌడ్, శ్రీనివాస్ గౌడ్, ఎం.ఇస్మ యిల్, వసంత, మహ్మద్, రవి,గోపి, ఎల్లయ్య పాల్గొన్నారు.

# కలెక్టరేట్ చుట్టూ దివ్యాంగుల ప్రదక్షిణలు

**సమయానికి అందని సదరం సర్టిఫికెట్లు**

**క్యాంపు పూర్తయినా నెలలతరబడి ఆలస్యం**

**ఆస్పత్రుల్లో పెండింగ్‌తోనే**

**జారీలో జాప్యం అంటున్న అధికారులు**



హైదరాబాద్, ఆగస్టు 22,ప్రభాతవార్త: సదరం సర్టిఫికెట్లు సమయానికి అందరక అర్హులైన దివ్యాంగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. టెస్టులు పూర్తి చేసుకున్నా సర్టిపికేట్లు రాక కలెక్టరేట్ చుట్టూ తిరుగున్నారు.అలాగే జిల్లాలో సదరం క్యాంపుల నిర్వాహణకు వైద్యఆరోగ్యశాఖ షెడ్యూల్ రిలీజ్ చేసిన గంటలోపే బుక్సింగ్ అయిపోతుండటంతో నెలల తరబడి మీసేవ సెంటర్ల చుట్టూ తిరుగుతన్నారు. ఒకవేళ స్లాట్ బుకింగ్ చేసుకుని క్యాంపులో చెకప్‌లు పూర్తయినా కూడా సర్టిఫికేట్ సకాలంలో అందడం లేదు. ఇలా వారం రోజుల్లో అందాల్సిన సర్టిఫికేట్లు నెలల తరబడి రాకపోతుండటంతో అర్హులు ఫించన్‌కు దూరమవుతున్నారు. అలాగే స్కూళ్లలోనూ సర్టిఫికేట్లు ఇచ్చేందుకు దివ్యాంగ విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. క్యాంప్‌లో స్లాట్‌బుకింగ్ నుంచి చెకప్‌లు పూర్తయినా కూడా సర్టిఫికేట్లు జారీలో ఆలస్యం చేస్తున్నారని దివ్యాంగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సదరం క్యాంపుల్లో చెకప్‌లు పూర్తయిన వెంటనే ఆస్పత్రిలో సర్టిఫికేట్లు ఇచ్చేలా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఇతరుల సాయం లేకుండా కలెక్టరేట్‌కు రాలేని పరిస్థితి ఉందని ఎన్నిసార్లు వచ్చినా అధికారులు ఆస్పత్రుల నుంచి ఇంకా రాలేదని సమాధానం ఇస్తున్నారని తెలుపుతున్నారు.

**నగరంలోని ఆరు ఆసుపత్రుల్లో క్యాంపులు**

నగరంలోని 6 ఆసుపత్రుల్లో సదరం క్యాంపులు నిర్వహిస్తున్నారు. కింగ్‌కోఠి జిల్లా ఆసుపత్రిలో సోమవారం, కోఠి ఈఎన్‌టిలో మంగళవారం, మెహదీపట్నం సరోజినీదేవవి దవాఖానాలో బుధవారం, నీలోఫర్, ఎర్రగడ్డ మెంటల్ ఆసుపత్రుల్లో గురువారం, మలక్‌పేట్ ఏరియా ఆసుపత్రిలో శుక్రవారం సదరం క్యాంపులు నిర్వహిస్తున్నారు. వీరికి ప్రతినెలా 27న వచ్చే నెలకు సంబంధించిన స్లాట్‌బుకింగ్ షెడ్యూల్ విడుదల చేస్తున్నారు. ఇందులో నీలోఫర్‌తోపాటు మరికొన్ని ఆసుపత్రుల్లో నెలకు 120 స్లాట్‌లు ఇస్తున్నారు. ఎక్కువగా ఫిజికల్ హ్యాండ్ క్యాప్ వారికి ఆర్థోపెడిక్ సంబంధించి మలక్‌పేట్, కింగ్ కోటిలో టెస్టులు చేస్తున్నారు. ఆయా ఆస్పత్రుల్లో నెలకు 240మందికి స్లాట్లు అందిస్తున్నారు. మిగతావాటిలో ఒక్కో హాస్పిటల్‌కి 45చొప్పున కేటాయిస్తున్నారు. స్లాట్లు రిలీజ్ చేసిన వెంటనే అన్ని పూర్తవుతున్నాయి. దీంతో బుకింగ్ చేసుకోకపోతే సదరం క్యాంపుకు హాజరయ్యే అవకాశం లేకపోవడంతో అర్హత ఉన్నా పెన్షన్ అందుకోలేకపోతున్నామని దివ్యాంగులు ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల పెన్షన్ 3016 నుంచి 4016కి పెంచింది. దీంతో అర్హులైన దివ్యాంగులు సదరం సర్టిఫికేట్లు లేనివారు మళ్ళీ దరఖాస్తు చేసుకుని క్యాంపుల్లో టెస్టులు చేయించుకుంటున్నారు.

## ప్రభుత్వ భూమి కేటాయించాలి



అఫ్జల్‌గంజ్,ఆగస్టు 22 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర పశు సంవర్ధకశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను ఎమ్మెల్సీ రహ్మత్‌బేగ్, గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇన్‌చార్జ్ నందకిషోర్ వ్యాస్‌బిలాల్,అహిర్‌సమాజ్ ప్రతినిధులతో కలిసి ప్రభుత్వ పరంగా అన్ని కులాలకు కేటాయించిన విధంగా ప్రభుత్వ భూమి కేటాయించాలని వినతి పత్రం అందచేశారు. ఈకార్యక్రమంలో శివచరణ్ అహిర్,గోపాల్‌చౌదరి, రాజారాం యాదవ్, ప్రీతంయాదవ్, నందుయాదవ్, ఉమేష్‌యాదవ్, మోతిలాల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు అన్యాయం చేసిన బిఆర్ఎస్

సైఫాబాద్, ఆగస్టు 22 ప్రభాతవార్త: బిఆర్ఎస్ పార్టీ బిసిలకు అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం 23 సీట్లు కేటాయించినందుకు నిరసనగా అనేక మంది బిసిలు మంగళవారం బషీర్‌బాగ్‌లో బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహం ఎదుట సిఎం కెసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బిసి పొలిటికల్ జెఏసి ఛైర్మన్ రాచాల యుగేందర్‌గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో 60 శాతానికిపైగా ఉన్న బిసిలకు బిఆర్ఎస్ పార్టీ తీరని అన్యాయం చేసిందని ఆరోపించారు. పది శాతం కూడా జనాభా లేని అగ్రవర్ణాలకు 60 సీట్లు కేటాయించిన బిఆర్ఎస్ పార్టీని వచ్చే ఎన్నికల్లో బిసిలు ఘోరంగా ఓడించాలని ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రం కోసం త్యాగం చేసిన బిసిలను కెసిఆర్ ఓటు బ్యాంక్‌గా వాడుకుంటూ రాజకీయంగా అణగదొక్కుతున్నారని ధ్వజమెత్తారు. లేని పక్షంలో వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను బొందపెడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు విజయ్‌భాస్కర్, అనుదీప్, అజయ్, చంద్రశేఖర్, గణేష్, కుమార్, శివ, గౌతమ్ పాల్గొన్నారు.



**సిఎం కెసిఆర్‌ను కలిసి కృతజ్ఞతలు తెలియజేస్తూ పుష్పగుచ్ఛాన్ని అందజేస్తున్న ఉప్పల్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు శాంతిసాయి జన్‌శేఖర్, పన్నాల దేవేందర్‌రెడ్డి, గీతా ప్రవీణ్‌ముదిరాజ్, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు**

## బాలుడిపై హత్యాయత్నం బెల్టుషాపుల పుణ్యమే

**మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్**

జగద్గిరిగుట్ట, ఆగస్టు 22 ప్రభాతవార్త : బాలుడిపై హత్యాయత్నం జరగడం బెల్టుషాపుల పుణ్యమేలని మాజీ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలంగౌడ్ పేర్కొనానరు. జగద్గిరిగుట్ట పరిధి కూన మహాలక్ష్మీనగర్‌లో బాలుడిపై హత్యాయత్నం జరిగిన విషయాన్ని తెలుసుకున్న ఆయన మంగళవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈసందర్భంగా బాధితుని కుటుంబసభ్యులు, భాజపాశ్రేణులతో కలిసి హత్యాయత్నం జరిగిన స్థలంలో ఆందోళన చేపట్టారు. అనంతరం ఆయన మాట్లడుతూ విచ్చలవిడిగా బెల్టు షాపుల నిర్వాహణ జరుగుతుందన్నారు. బాలుడి వైద్యఖర్చులను ప్రభుత్వం భరించాలన్నారు. బాలుడి తల్లికి ఫించన్, కుటుంబానికి డబుల్‌బెడ్‌రూం కేటాయించాలని అదే విధంగా రూ,20లక్షల రూపాయలు ఆర్థిక సాయంగా అందించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత మందుల ఖర్చులకి ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు జెకె.శేఖర్‌యాదవ్, భాజపా శ్రేణులు, కాలనీవాసులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

**బాలుడిపై హత్యాయత్నం కేసులో నిందితుడి అరెస్ట్**

బాలుడిపై హత్యాయత్నం కేసులో నిందితుడిని జగద్గిరిగుట్ట పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. సిఐ క్రాంతికుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. జగద్గిరిగుట్ట పరిధి కూన మహాలక్ష్మీనగర్ ప్రాంతంలో నివాసం ఉంటున్న లక్ష్మీ, దుర్గయ్య దంపతుల కుమారుడిని అదే బస్తీలో నివాసం ఉంటున్న యాదగిరి అనే వ్యక్తి ఓ పాఠశాల వద్దకు తీసుకొని వెళ్ళి గొంతు కోసి పరారైయ్యాడు. బాలుడి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తును వేగవంతం చేశారు. నిందితున్ని అదుపులోకి తీసుకొని విచారించగా నేరం అంగీకరించడంతో అరెస్ట్ చేసి మంగళవారం రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు.

## టిక్కెట్ నిరాకరణపై ఎమ్మెల్యే భేతి వర్గీయుల నిరసన

**సోషల్ మీడియాలో పోస్టులు.. నేతల పరామర్శలు**



**ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డిని కలిసిన పార్టీ నేతలు**

ఉప్పల్, ఆగస్టు 22 ప్రభాతవార్త : ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డికి అసెంబ్లీ టిక్కెట్ కేటాయించకపోవడంపై ఆయన వర్గీయులు సోషల్ మీడియాలో నిరసన గళం విప్పారు. గత 20 సంవత్సరాలుగా పార్టీ కోసం పనిచేస్తున్న తమ నేతకు టిక్కెట్ కేటాయించకపోవడం అర్థం కాని ప్రశ్నగా ఉందని, తెలంగాణ ఉద్యమంలో బేతి పనిచేశారని, సిఎం కెసిఆర్‌ను దేవుడిగా భావించి పోరాటం చేశారని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా సోమవారం సిఎం కెసిఆర్ ఎమ్మెల్యే అభ్యర్థుల ప్రకటనకు మూడు రోజుల ముందు నుంచే ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి వివిధ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. ఇటీవల మంత్రి కేటిఆర్ నగర పర్యటనలోనే బేతి సుభాష్‌రెడ్డి టిక్కెట్ విషయం ప్రస్తావనకు వచ్చినట్లు సమాచారం. అయితే టిక్కెట్ విషయంపై సిఎం నుంచి సరైన సమాధానం రాకపోవడంతో మూడు రోజులుగా ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి ఇంటికే పరిమితం అయ్యారు. పలువురు నేతలు, మహిళలు ఆయన ఇంటికి వచ్చి పరామర్శించి వెళుతున్నారు.

## యువతకు రాజకీయాల్లో అవకాశాలు కల్పించాలి

సైఫాబాద్, ఆగస్టు 22 ప్రభాతవార్త: అన్ని రాజకీయ పార్టీలు యువతను రాజకీయాల్లో రాణించేందుకు తగిన ప్రోత్సాహం కల్పించాలని యువశక్తి జాతీయ అధ్యక్షుడు, ఆల్ ఇండియా స్టూడెంట్ ఆర్గనైజేషన్ క్లబ్ న్యూఢిల్లీ జాతీయ కౌన్సిల్ సభ్యుడు లోకేశ్‌నాయక్ విజ్ఞప్తి చేశారు. దేశవ్యాప్తంగా జరిగే అన్ని ఎన్నికల్లో పంచాయితీ, మున్సిపాలిటి, అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో యువతకు రాజకీయ పార్టీలు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన కోరారు. మంగళవారం ఎస్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యువత సంక్షేమానికి స్టూడెంట్ కౌన్సిల్ కార్పోరేషన్‌చైర్మన్ బోర్డు ఏర్పాటు చేయాలని, స్కిల్ ఇండియా, స్టార్టప్‌లు, ఇన్నోవేషన్ ప్రోగ్రామ్‌లను అందించే యువతకు మద్దతు ఇస్తున్న మాదిరిగానే ఎన్నికల్లో యువతకు ప్రాధాన్యత కల్పించాలని కోరారు. ఈకార్యక్రమంలో తెలంగాణ వైపిపి నాయకుడు రవీందర్, ప్రవీణ్, చిరంజీవి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంజనీర్ల ప్రమోషన్లు పునరుద్ధరించాలి

**రాష్ట్ర విద్యుత్‌శాఖ రివర్షన్ ఇంజనీర్ల జేఏసీ**



**డిమాండ్లతో కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న ఇంజనీర్ల జేఏసీ ప్రతినిధులు**

హైదరాబాద్, ఆగస్టు 22,ప్రభాతవార్త: టిఎస్‌ట్రాన్స్‌కో, జెన్‌కోలో వెనక్కి తీసుకున్న ప్రమోషన్లను వెంటనే పునరుద్ధరించాలని తెలంగాణ రాష్ట్ర విద్యుత్‌శాఖ రివర్షన్ ఇంజనీర్లు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ట్రాన్స్‌మిషన్ నెట్‌వర్క్ బోలపేతం కోసం రెండేళ్లపాటు మూడుపోస్టులోన్ల పనిచేసిన ఉద్యోగులకు ఇచ్చిన బహుమానం స్వరాష్ట్రంలో పొందిన పదోన్నతులు వెనక్కి తీసుకోవడమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈమేరకు మంగళవారం సోమాజిగూడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇంజనీర్లు డి.బాలాజీ,రమేష్‌బాబు, ప్రవీణ్‌కుమార్ మాట్లాడారు. గడిచిన 9నెలలుగా మెనేజ్‌మెంట్‌కు ఎన్నిసార్లు విన్నవించినా సమస్య పరిష్కారం కాలేదన్నారు. తెలంగాణలో ఇతర శాఖలో ఏఉద్యోగికి రివర్షన్ ఇవ్వలేదని సూపర్ న్యూమరీ పోస్టులు క్రియేట్ చేసి సర్దుబాటు చేశారన్నారు. 4ఏళ్లపాటు ఖాళీగా కూర్చొబెట్టి జీతాలిచ్చిన సస్థలు తెలంగాణ ఇంజనీర్లకు ఒక్క ప్రమోషన్ తిరిగి ఇచ్చేందుకు ఆలోచించడం విచారకరమన్నారు. ఈకార్యక్రమంలో ఇంజనీర్లు రాంకోఠి, రామరాజు, శ్రీనివవాస్, ప్రవీణ్, రాధాకృష్ణ, 70మంది ఇంజనీర్లు పాల్గొన్నారు.

## నాంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ టిక్కెట్ సిహెచ్. ఆనంద్‌కుమార్‌గౌడ్ ఇవ్వాలి



అఫ్జల్‌గంజ్, ఆగస్టు 22 ప్రభాతవార్త : నాంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ టిక్కెట్ సిహెచ్. ఆనంద్‌కుమార్‌గౌడ్ ఇవ్వాలని కోరుతూ మంగళవారం నాంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు తెలంగాణ హోంశాఖ మంత్రి మహమ్ముద్‌అలీకి వినతి పత్రం అందచేశారు.అందుకు ఈవిషయాన్ని ముఖ్యమంత్రి కెసిఆర్ దృష్టికి తీసుకువెళ్లేందుకు గాను కృషి చేస్తానన్నారు.

## వాటర్ రిజర్వాయర్ల పరిశీలన



**నూతనంగా నిర్మించిన సర్వీస్ రిజర్వాయర్లను పరిశీలిస్తున్న బండ్లగూడ కార్పోరేషన్ మేయర్ మహేందర్‌గౌడ్**

నార్సింగి, ఆగస్టు 22 ప్రభాతవార్త : బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ పరిధిలో నూతనంగా నిర్మించిన వాటర్ రిజర్వాయర్లను మంగళవారం మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్, జల మండలి మేనేజర్ నరేందర్‌తో కలిసి పరిశీలించారు. కార్పోరేషన్ పరిధిలో ఎన్ని రిజర్వాయర్లు, ఎంత సామర్థ్యంతో నిర్మించారు? ఎప్పుడు వీటిని ప్రారంభించడం జరుగుతుంది? అన్న అంశాలపై చర్చించారు. నూతన రిజర్వాయర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తే ప్రజలకు శాశ్వతంగా నీటి సమస్య తొలగిపోతుందని మేయర్ పేర్కొన్నారు. కృష్ణా, గోదావరి జలాలను ఈ రిజర్వాయర్లలో నింపి సరఫరా చేయడం వలన బండ్లగూడ కార్పోరేషన్ పరిధిలో నీటి సమస్య అనే మాట ఉండదన్నారు. సమైక్య పాలనలో జనవరి వచ్చిందంటే చాలు నీటి కోసం మహిళలు ట్యాంకర్ల వద్ద యుద్ధాలు చేసే వారని, స్వరాష్ట్రం ఏర్పడిన తరువాత ప్రజల ఇబ్బందులను సీఎం కేసీఆర్ పూర్తిగా తొలగించారన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ అధ్యక్షులు సురేష్‌గౌడ్, మున్సిపల్ మేనేజర్ వేణుగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జైనగర్‌లో తాగునీటి కనెక్షన్లు



జైనగర్‌లో తాగునీటి కనెక్షన్‌లు ఇస్తున్న జలమండలి అధికారులు

సికింద్రాబాద్, ఆగస్టు 22 ప్రభాతవార్త : బన్సీలాల్‌పేట్ డివిజన్‌లోని జైనగర్ కాలనీ వడ్డెరబస్తీలో జలమండలి అధికారులు తాగునీటి నూతన కనెక్షన్‌లను ఏర్పాటు చేశారు. బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు ఎల్. వెంకటేషన్ రాజు ఆధ్వర్యంలో స్థానికులు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను కలిసి తాగునీటి కనెక్షన్‌లు ఇప్పించాల్సిందిగా కోరారు. ఇందుకు మంత్రి స్పందించి జలమండలి అధికారులను వెంటనే తాగునీటి కనెక్షన్‌లు ఇవ్వాల్సిందిగా ఆదేశించారు. కాగా జలమండలి అధికారులు బస్తీ ప్రజలకు తాగునీటి కనెక్షన్‌లు ఇచ్చారు. మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, వెంకటేషన్ రాజులకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

## రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుంది

సికింద్రాబాద్, ఆగస్టు 22 ప్రభాతవార్తః రానున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించాలని ప్రముఖ సంఘ సేవకుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నాగులూరి సాయిబాబా ఆకాంక్షించారు. తిరుమల తిరుపతి వెంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామి వారిని దర్శించుకుని ఈ మేరకు కోరుకున్నట్లు తెలిపారు. అలాగే కాంగ్రెస్ అధిష్టానం సికింద్రాబాద్ నియోజకవర్గం నుంచి పోటీ చేసే అవకాశం కల్పిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తనకు అవకాశం కల్పిస్తే అత్యధిక మెజారిటీతో ఘన విజయం సాధిస్తానని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అఖండమైన మెజారిటీతో విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

**వడ్డేపల్లి రాజేశ్వరరావు**



పార్టీ శ్రేణులతో కలిసి పాదయాత్ర చేస్తున్న రాజేశ్వరరావు

కెపిహెచ్‌బి కాలనీ, ఆగస్టు 22, ప్రభాతవార్త : కూకట్‌పల్లి నియోజకవర్గంలో సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బిజెపి కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పేర్కొన్నారు. ఇంటింటికి బిజెపి భరోసా యాత్ర పేరిట 51వ రోజు పాదయాత్రను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఫతేనగర్ డివిజన్ గౌతంనగర్‌లో నిర్వహించారు. గడపగడప తిరుగుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. 9సంవత్సరాలలో కూకట్‌పల్లిని అభివృద్ధి చేసామని చెప్తున్న గౌతం నగర్ అంగన్వాడీ కేంద్రం, ప్రైమరీ పాఠశాల భవనాలు ఎక్కడ అని ప్రశ్నించారు. భవనం లేక ప్రైమరి పాఠశాల విద్యార్థులను కమ్యూనిటీ భవనంలో ఉంచడం, 110మంది విద్యార్థులను 2 గదుల్లో ఉంచి పాఠాలు బోధించడం బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఉదయ్ కుమార్, బి.రామ్మోహన్, సతీష్‌కుమార్, శేషు, తులసిరాం, ప్రమోద్, నీతూసింగ్, ఉషరాణి తదితరులు పాల్గొన్నారు.

## స్టేషన్ బుద్వేల్ ప్రాంతంలో కార్పొరేటర్ పర్యటన



బస్తీలలో పర్యటిస్తున్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి, అధికారులు

మైలార్‌దేవ్‌పల్లి, ఆగస్టు 22 ప్రభాతవార్త : మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని స్టేషన్ బుద్వేల్‌లో స్థానిక ప్రజల విజ్ఞప్తి మేరకు కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి మంగళవారం పలు శాఖలకు చెందిన అధికారులతో కలిసి డ్రైనేజీ సమస్య, మంచి నీరు, కాలనీ మౌళిక సదుపాయాల కల్పన కోసం పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ కాలనీ అభివృద్ధి కోసం అన్ని విధాల కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో జగన్, కిశోర్, భరత్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రాహుల్, చిన్న, పాండు రామారావు, శ్రీ కాంత్‌రెడ్డి, కుమార్ శ్రీనివాస్‌రెడ్డి, మన్మోహన్ సాయి, వాటర్ వర్క్స్ సూపర్ వైజర్ వినయతో పాటు పలువురు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ పార్టీ దళితులకు పెద్ద పీట



సమావేశంలో మాట్లాడుతున్న బిఆర్ఎస్ పార్టీ కార్వాన్ ఎమ్మెల్యే అభ్యర్థి మిత్ర కృష్ణ

మెహిదీపట్నం, ఆగస్టు 22, ప్రభాతవార్త : బిఆర్ఎస్ పార్టీ దళితులకు సముచిత స్థానం కల్పిస్తుందని, ముఖ్యమంత్రి కేసీఆర్ దళితుల అభివృద్ధి కోసం దళిత బందును ప్రవేశపెట్టి వారిని ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ కార్వాన్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మిత్ర కృష్ణ తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరుతున్నాయని తెలిపారు. మంగళవారం గుడిమల్కాపూర్ డివిజన్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మిత్ర కృష్ణ పాల్గని మాట్లాడారు. గత 50 సంవత్సరాలుగా నగరంలో జనరల్ స్థానంలో ఉన్నటువంటి నియోజకవర్గాన్ని ఏ పార్టీ కూడా దళితులకు ఇవ్వలేదని గుర్తు చేశారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలే బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు శ్రీరామ రక్ష అని, అవే అభ్యర్థులను గెలిపిస్తాయన్నారు. సమావేశంలో నియోజకవర్గ నాయకులు తూముకుంట అరుణ్‌కుమార్, రాజులు ఉన్నారు.

## బేగంపేటలో ఎమ్మెల్యే మాధవరం పాదయాత్ర



బేగంపేటలో నిర్వహించిన పాదయాత్రలో ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే మాధవరం

బేగంపేట ఆగస్టు 22, ప్రభాత వార్త : అయ్యా మా బస్తీలో ఎవరైనా చనిపోతే మేము ఎన్నో ఏళ్లుగా శ్మశాన వాటికలో వసతులు లేక రోడ్లపై స్నానాలు చేసే వాళ్లం. కాల్చేందుకు నానా ఇబ్బందులు పడ్డాం. మీరు మాకు మహా పరి నిర్వాణ(శ్మశాన వాటిక)ను నిర్మించి ఇచ్చారు. మీ మేలు ఎప్పటికీ మరువం. మళ్లీ మిమ్మల్నే గెలిపించు కుంటాం అంటూ వృద్దులు, మహిళలు, యువకులు కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆయన పాదయాత్ర చేస్తున్న శ్యాంలాల్ బిల్డింగ్‌లో పూల వర్షం కురిపించారు. 18వ రోజు పాదయాత్రలో భాగంగా కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బేగంపేట డివిజన్ పరిధిలోని శ్యాంలాల్ బిల్డింగ్, అంబేద్కర్ నగర్, పోచమ్మ బస్తీ, బాంబేహోల్వా కాంపౌండ్, గురుమూర్తిలేన్ లలో బేగంపేట కార్పొరేటర్ టి.మహేశ్వరి శ్రీహరితో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ముందుగా శ్యాంలాల్ బిల్డింగ్ లోని శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో ఎమ్మెల్యే మాధవరం, కార్పొరేటర్ మహేశ్వరి శ్రీహరి లు పూజలు నిర్వహించారు. అనంతరం పాదయాత్ర కొనసాగుతున్న ప్రాంతాల్లో ప్రజలు మాధవరంకు స్వాగతం పలికారు. పూలు చల్లుతూ, హారతులతో స్వాగతించారు. ఈ పాదయాత్రలో డివిజన్ అధ్యక్షులు పొన్న బోయిన సురేష్ యాదవ్, సెక్రటరీ నరేష్, బీఆర్ఎస్ నాయకులు టి.శ్రీహరి, సి.సత్య నారాయణ, అరీఫ్, తాళ్ల రాజయ్య, పాటిగడ్డ గిరి, పాండు, గోవింద్, రాజేందర్ ముదిరాజ్, కేవీఆర్ రాజు, సాయిలు, కెంబాసారం సురేష్, టి.శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## వైభవోపేతంగా ప్రపంచ జానపద దినోత్సవం



కళాప్రదర్శనలను తిలకిస్తూ ప్రసంగిస్తున్న కిషన్‌రావు, లింగయ్య

నాంపల్లి, ఆగస్టు 22 ప్రభాత వార్త : సమాజ వికాసానికి మూలం, పల్లెలకు గుండెకాయ లాంటిదని జానపదమని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య తంగెడ కిషన్‌రావు అన్నారు. ప్రపంచ జానపద దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం జానపద కళలశాఖ ఆధ్వర్యంలో విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో మంగళవారం జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కిషన్‌రావు త్వరలో బాచుపల్లి నూతన ప్రాంగణంలో తెలంగాణ జానపద కళోత్సవాలను నిర్వహించడానికి కృషిచేస్తానన్నారు. విశ్వవిద్యాలయ జానపద కళల విభాగాధిపతి డా. నీరడి లింగయ్య నేతృత్వంలో సిందే రమేష్ గద్వాల బృందంచే తోలుబొమ్మలాట ప్రేక్షకులను ఆకట్టుకోగా షాద్‌నగర్ కడెం పెంటయ్య బృందంచే సంప్రదాయ వీరముష్టి ప్రదర్శన గగుర్గొల్పింది. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య భట్టు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాజాబహదూర్ వెంకట్రామిరెడ్డి విగ్రహానికి నివాళులు



రాజాబహదూర్ వెంకట్రామిరెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త: రాజాబహాదుర్ వెంకట్రామిరెడ్డి విగ్రహానికి మంగళవారం అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ఘనంగా నివాళులర్పించారు. నారాయణగూడ వైఎంసిఎ చౌరస్తాలోని విగ్రహానికి ఆయన పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం అంబర్‌పేట నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా రెండవసారి అవకాశం లభించిన సందర్భంగా ఎమ్మెల్యే కాలేరు శ్రీరమణ థియేటర్ చౌరస్తాలతోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి, అంబర్‌పేట ఆలీకేఫ్ చౌరస్తాలోని జ్యోతిరావుపూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అంబర్‌పేటలోని అంబర్‌షాహేబాబా దర్గాలో ముస్లిం పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అంబర్‌పేట కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్, బిఆర్ఎస్ నాయకులు గెల్వయ్య, శ్రీరాములు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలేరు మాట్లాడుతూ అంబర్‌పేట నియోజకవర్గం అభివృద్ధికి గతంలో ఇక్కడ ప్రాతినిధ్యం వహించిన ఎమ్మెల్యేలు పాటుపడలేదని, తాను ఎమ్మెల్యేగా గెలిచాకనే వేల కోట్లతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు.

**ఎమ్మెల్యేను కలిసిన అంబర్‌పేట తహాశీల్దార్..** అంబర్‌పేట నూతన తహాశీల్దార్ కె.బిక్షపతి మంగళవారం ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్‌ను కలిశారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆయన ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు.

## సబ్బండ వర్గాల సంక్షేమమే బిఆర్ఎస్ సర్కారు లక్ష్యం

**నార్సింగి మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకటేష్ యాదవ్**

నార్సింగి, ఆగస్టు 22 ప్రభాతవార్త : సబ్బండ వర్గాల ప్రజల సంక్షేమమే బిఈఆర్ఎస్ సర్కారు లక్ష్యంగా పని చేస్తుందని నార్సింగి మున్సిపల్ వైస్ చైర్మన్ గొర్ల వెంకటేష్ యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం నార్సింగి మున్సిపల్‌లోని 54.మందికి బిసి బంధు పథకం కింద రూ.54లక్షల చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ బీదపల పక్షపాతి అని, అండగా నిలిచిన బీదలందరి ఎదుగుదలకు సంక్షేమ పతకాలు సమర్థవంతంగా అమలు చేస్తున్నారని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఆసరా పించన్లు, రైతు బంధు, రైతు భీమా, కళ్యాణలక్ష్మి, ఇంటింటికి నల్లా కనెక్షన్ ద్వారా నీటి సరఫరా, కేసీఆర్ కిట్లు, దళితబంధు, బిసి బంధు పతకాలు అర్హులైన ప్రతీ ఒక్కరికి అందిస్తూ వస్తున్నారన్నారు. సమైక్య రాష్ట్రంలో ఉపాధి లేక దేశ దేశాలకు వలస వెళ్లిన ప్రజలందరూ ఇప్పుడు తిరిగి సొంత గ్రామాలలోకి వచ్చి పొల్లాల్లో పంటలు పండిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు శివారెడ్డి, సునీత గణేష్, పత్తి శ్రీకాంత్, నాయకులు పొన్న రమేష్, రాజు యాదవ్ పాల్గొన్నారు.

## కంటోన్మెంట్ అభివృద్ధికి కృషి చేస్తా : రామక్రిష్ణ



4వ వార్డులో బిటీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న బోర్డు సభ్యుడు రామక్రిష్ణ తదితరులు

కంటోన్మెంట్, ఆగస్టు 22 ప్రభాతవార్త: కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని వివిధ ప్రాంతాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని బోర్డు సభ్యుడు జె.రామ క్రిష్ణ తెలిపారు. 4వ వార్డులోని పికెట్ లక్ష్మి నగర్‌లో రూ.30 లక్షల వ్యయంతో చేపట్టనున్న బిటీ రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు టోపీ శంకర్, సతీష్ కుమార్, నాగభూషణ్ రెడ్డి, విజయానంద్ పాల్గొన్నారు.

## ప్రభుత్వవిప్ గాంధీని కలిసిన సగర సంఘం నేతలు



కెపిహెచ్‌బి కాలనీ, ఆగస్ట్ 22, ప్రభాతవార్త : శేరిలింగంపల్లి నియోజకవర్గం నుండి మూడోసారి బిఆర్ఎస్ అభ్యర్థిగా ప్రభుత్వవిప్ అరికెపూడి గాంధీని ప్రకటించిన నేపథ్యంలో జగద్గిరిగుట్ట సగర సంఘం నేతలు మంగళవారం గాంధీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సగర సంఘం అధ్యక్షులు ఆర్.కె. దయాసాగర్ ప్రభుత్వవిప్ అరికెపూడి గాంధీని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సగర సంఘం స్టీరింగ్ కమిటీ సభ్యులు గిన్నె భీమయ్య సాగర్, ప్రధాన కార్యదర్శి అస్కాని శ్రీనివాస్ సాగర్, నాయకులు అస్కాని కొండయ్య సాగర్, ఏ.శ్రీనివాస్ సాగర్, ఎన్.రామకృష్ణ సాగర్, డి.గోపాల్ సాగర్, వార్డు కమిటీ సభ్యులు ఆర్.చంద్రమోహన్ సాగర్, కె.పి.శివ సాగర్, జి.శ్రీనివాస్ సాగర్, విద్యాసాగర్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే అభివృద్ధి : ముంబాయి ఎమ్మెల్యే అల్వాని

తార్నాక, ఆగస్టు 22 ప్రభాతవార్త: బిజెపి పాలిత రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే దేశం, రాష్ట్రాలు అభివృద్ధి చెందుతున్నాయని ముంబాయి ఎమ్మెల్యే పరాగ అల్వాని తెలిపారు. మంగళవారం తార్నాకలోని మాజీ మేయర్ బండ కార్తీక రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన మేధావులు, యూనివర్సిటీ ప్రొఫెసర్లు, అడ్వకేట్లు, కుల సంఘాల ప్రతినిధుల సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.

## మంత్రిని భారీ మెజార్టీతో గెలిపిస్తాం : బిఆర్ఎస్ నాయకులు



మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను సన్మానిస్తున్న బిఆర్ఎస్ శ్రేణులు

కంటోన్మెంట్, ఆగస్టు 22 ప్రభాతవార్త: త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు సనత్ నగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు టికెట్ ఖరారు కావడంతో మంగళవారం మారేడ్‌పల్లిలోని తలసాని శ్రీనివాస్ యాదవ్ నివాసానికి నాయకులు, కార్యకర్తలు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి మంత్రి తలసానికి శాలువకప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. బాణ సంచాలు కాల్చి డప్పు చప్పుళ్ళ, నృత్యాలతో సందడి చేశారు. మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను బారీ మెజార్టీతో గెలిపిస్తామని పార్టీ శ్రేణులు విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మోండా డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆకుల రూప హరిక్రిష్ణ, పద్మారావు నగర్ ఇన్‌ఛార్జి గుర్రం పవన్ కుమార్ గౌడ్, కార్పొరేటర్లు హేమలత, మహేశ్వరీ, లక్ష్మిబాల్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు అత్తెల్లి అరుణ శ్రీనివాస్‌గౌడ్, శైలేందర్, మిట్టపల్లి బాబురావ్, మహేశ్, శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

## 8 లక్షల 40 వేల రూపాయల చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే కాలేరు



హైదరాబాద్, ఆగస్టు 22 ప్రభాతవార్త: అనారోగ్య కారణాలతో ఆసుపత్రులలో చికిత్స పొందిన 9 మంది లబ్ధిదారులకు మంగళవారం గోల్నాక క్యాంప్ కార్యాలయంలో స్థానిక ఎమ్యెల్యే కాలేరు వెంకటేష్ 8 లక్షల 40 వేల రూపాయల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఈ చెక్కులను పంపిణి చేయడం జరిగిందన్నారు. సిఎం కెసిఆర్ పేద ప్రజలకు ఎప్పుడు ఆపద వచ్చినా అదుకుంటున్నారని చెప్పారు. పేదలకు ఏమైన సమస్యలు ఉంటే పరిష్కారిస్తానని చెప్పారు.

## బిజెపి నాయకులు పేపర్ల కంటే ప్రజల్లో ఉండాలి

**కర్ణాటక ఎమ్మెల్యే మునిరత్నం నాయుడు**



మునిరత్నం నాయుడుని సన్మానిస్తున్న బిజెపి శ్రేణులు

మూసాపేట, ఆగస్ట్ 22, ప్రభాతవార్త : శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని బూత్ లెవల్ నాయకుల బలోపేతంలో భాగంగా మంగళవారం వివేకానందనగర్, హైదర్‌నగర్ డివిజన్ల కార్యవర్గ సమావేశంలో ముఖ్య అతిథిగా కర్ణాటకలోని రాజరాజేశ్వరి నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే మునిరత్నం నాయుడు విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్‌లోని పని చేసే నాయకులు కేవలం పేపర్లలో పేర్లు రాయించుకొని నాయకులు అనిపించుకొన్న దాని కంటే ప్రతి బూతుకు పదిమంది నాయకులు ప్రజలతోటి ఉండి వారి అవసరాలు తీర్చుట వలన నాయకత్వం పెరుగుతుందని, ఇది ప్రజల్లో శాశ్వతంగా నాయకత్వ గుర్తింపు లభిస్తుందని తెలియజేశారు. ఇలాంటి నాయకులే వ్యక్తిగత గుర్తింపుతో కనీసం వంద ఓట్ల వేయించగలరని, వేయించే నాయకులు తయారు కావాలని అన్నారు. అనంతరం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ కొరదాల నరేష్ మాట్లాడుతూ ప్రతి డివిజన్‌లో ప్రతి బూత్‌లో బలమైన నాయకత్వం ఉండాలని ఓటర్ లిస్టులో ఉన్న పేర్లను ఆ బూత్‌నూ చూసే నాయకులు పూర్తి అవగాహన ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ల ఇంచార్జ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జానకి రామరాజు, సత్యనారాయణ, సురభి రవీందర్‌రావు, అసెంబ్లీ కన్వీనర్ రాఘవేంద్రరావు, కో కన్వీనర్ మణిభూషణ చారి, డివిజన్ అధ్యక్షులు నవీన్‌గౌడ్, నర్సింగ్‌రావు, యువమోర్చా ప్రధాన కార్యదర్శి అరుణ్ జిల్లా అధికార ప్రతినిధి వేణుగోపాల్ యాదవ్ పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌కు శుభాకాంక్షల వెల్లువ

**నాలుగోసారి లక్ష మెజారిటీ పక్కా అంటున్న నాయకులు**



బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ అభ్యర్థిగా బరిలో దిగుతున్న ప్రకాశ్‌గౌడ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న నార్సింగి బిఆర్ఎస్ నేతలు

నార్సింగి, ఆగస్టు 22 ప్రభాతవార్త : రాజేంద్రనగర్ నియోజకవర్గం ఆవిర్భావం నుంచి వరుసగా హ్యాట్రిక్ విజయాలు సాధించిన తొలుకంటి ప్రకాశ్‌గౌడ్‌కు సీఎం కేసీఆర్ ప్రకటించిన బిఆర్ఎస్ అభ్యర్థుల జాబితాలో స్థానం లభించింది. దీంతో ప్రకాశ్‌గౌడ్ అభిమానులు, నాయకులు, ప్రజా ప్రతినిధులంతా ఆయనకు శుభాకాంక్షలు తెలుపడానికి ఎగబడుతున్నారు. మిఠాయిలు పంచుకోవడం, భారీ బాణా సంచాలు పేల్చడం, పుష్పగుచ్ఛాలిచ్చి శుభాకాంక్షలు తెలుపడానికి వస్తున్న ప్రజలతో ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ ఇళ్లు, క్యాంప్ ఆఫీసులు జాతరను తలపిస్తున్నాయి. మంగళవారం బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్, డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి, బిఆర్ఎస్ అధ్యక్షులు సురేష్‌గౌడ్, సహకార సంఘం అధ్యక్షులు రాందాస్, కార్పొరేటర్లు చంద్రశేఖర్, పద్మావతి పాండు, సంతోషి రాజిరెడ్డి, రవీందర్‌రెడ్డి, మాలతీ నాగరాజు, పద్మావతి పాపయ్య యాదవ్, సాగర్‌గౌడ్, శ్రీలతగౌడ్, అస్లాం, గౌషియా ఖాజా తదితరులు అంతా వెళ్లి ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే నార్సింగి మున్సిపాలిటీ చైర్ పర్సన్ రేఖ యాదగిరి, వైస్ చైర్మన్ వెంకటేష్ యాదవ్, మండల అధ్యక్షులు నర్సిహ్మా, మాజీ ఎంపిపి తలారి మల్లేష్ ముదిరాజ్, కౌన్సిలర్లు శివారెడ్డి, పత్తి శ్రీకాంత్, యాదమ్మ, సునీత గణేష్, విజేత ప్రశాంత్ యాదవ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యం.ప్రవీణ్ యాదవ్, సీనియర్ నాయకులు నాగేష్ యాదవ్, పొన్న రమేష్‌లు, మణికొండ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి, అధ్యక్షులు శ్రీరాములు తదితరులు ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ దఫా ప్రకాశ్‌గౌడ్‌కు లక్ష మెజారిటీ పక్కా అని బిఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.



ఎమ్మెల్యే ముఠాగోపాల్‌ను సత్కరించిన దృశ్యం

## కోట్లాది రూపాయలతో అభివృద్ధి

**ఎమ్మెల్యే ముఠాగోపాల్**

చిక్కడపల్లి, ఆగస్టు 22 ప్రభాతవార్త: ముషీరాబాద్ నియోజకవర్గంలో కోట్లాది రూపాయల వ్యయంతో వివిధ రకాల అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడం జరిగిందని, తాను చేపట్టిన కార్యక్రమాలే తనను గెలిపిస్తాయని స్థానిక ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. మంగళవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్యపార్కులో వాకర్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా తిరిగి ముఠాగోపాల్ పేరును ప్రకటించిన సందర్భంగా ఘనంగా సత్కరించే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యువనేత ముఠాజైసింహా, క్లబ్ అధ్యక్షుడు రమేశ్‌రెడ్డి, వెంకటకృష్ణ(బబ్లూ), బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రావులపాటి మోజెస్, మన్నె దామోదర్‌రెడ్డి, అయిలినేని కిషన్‌రావు, క్లబ్ నాయకులు సంతోష్‌గౌడ్, రఫీ, నిరంజన్‌రెడ్డి, భగత్‌గౌడ్, బిఆర్ఎస్ నేతలు టెంపుల్ జనార్దన్, వివేక్, సిపిఐ ముషీరాబాద్ నియోజకవర్గం కార్యదర్శి బి.వెంకటస్వామిగౌడ్ పాల్గొన్నారు.

## బాలికలు ఆత్మ స్థైర్యంతో ఎదగాలి



కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర సాహిత్య రచయిత నిఖిలేశ్వర్

చార్మినార్, ఆగస్టు 22 ప్రభాతవార్త : పాతబస్తీ దూద్‌బౌలిలోని ఆశ్రిత బాలికల హోంను మంగళవారం దిగంబర కేంద్ర సాహిత్య, జన సాహితి సంస్థాపక సభ్యులు నిఖిలేశ్వర్ సందర్శించారు. ఈ సందర్భంగా నిఖిలేశ్వర్ బాలికలను ఉద్దేశించి మాట్లాడుతూ బాలికలు భయ పడకుండ ఆత్మ స్థైర్యంతో పాటు స్వశక్తితో జీవితంలో ఎదగాలని తెలిపారు. బాలికలు బాగా చదువుకుని అన్ని రంగాలలోను రాణించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో న్యాప్ ఫౌండేషన్ అధ్యక్షులు అనిల్ కుమార్, రాహుల్, సమీన్, స్ఫూర్తి, ఆశ్రిత ప్రాజెక్టు కోఆర్డినేటర్ వి.పర్వతాలు, సిబ్బంది ఎఫోన్, రామస్వామి, మమత పాల్గొన్నారు.



తార్నాకలో బిజెపి సమావేశంలో ప్రసంగిస్తున్న ముంబాయి ఎమ్మెల్యే పరాగ అల్వాని తదితరులు

## 4 జనరల్ స్థానాల్లో టికెట్లను కేటాయించాలి

**మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు తల్లమెల్ల హాసేన్**



కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి వినతిపత్రం సమర్పిస్తున్న మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు తల్లమెల్ల హాసేన్

చిక్కడపల్లి, ఆగస్టు 22 ప్రభాతవార్త: రాష్ట్రంలో అన్ని రాజకీయ పార్టీలు ఎస్సీ వర్గాల వారికి ప్రస్తుత దామాషా ప్రకారం త్వరలో జరగబోయే శాసనసభ ఎన్నికల్లో రిజర్వ్ స్థానాలతో పాటు నాలుగు జనరల్ స్థానాల్లో అసెంబ్లీ టికెట్లను కేటాయించాలని మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు తల్లమెల్ల హాసేన్ డిమాండ్ చేశారు. బాగ్‌లింగంపల్లిలో మంగళవారం ఆయన విలేక రులతో మాట్లాడారు. ఇదే అంశాన్ని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి, టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్‌ను కలిసి వినతిపత్రాలను సమర్పించడం జరిగిందని వివరించారు. పెరిగిన జనాభా దామాషా ప్రాతిపదికన ఎస్సీ కులాల వారికి 15శాతం నుంచి 20శాతం, ఎస్టీలకు 7శాతం నుంచి 10శాతం రిజర్వేషన్‌లు పెంచాలని, తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం ఎస్సీల జనాభా 20శాతం ప్రకారం అదనంగా ఆరు జనరల్ స్థానాలోన్ల 6 స్థానాలు కేటాయించాలని, ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో ఒక అసెంబ్లీ స్థానాన్ని మాలకుల సామాజానికి టికెట్ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ముండ్లగిరి కాంతయ్య, జాతీయ ప్రధాన కార్యదర్శులు మేకతొట్టి కాంతయ్య, మంచాల వెంకటస్వామి, కామల్ల ప్రవీణ్, జిల్లా అధ్యక్షుడు బోయిల అఖిల్‌రెడ్డి, మల్ల గాలయ్య, నరసయ్య, ఎడ్ల కళ్యాణ్ పాల్గొన్నారు.

## ఆర్.కృష్ణయ్యకు ప్రజా ఉద్యమశిఖర పురస్కారం



ఆర్.కృష్ణయ్యను ప్రజా ఉద్యమశిఖర పురస్కారంతో సత్కరిస్తున్న దామోదర్‌గుప్తా, దైవజ్ఞశర్మ, ఆమని

రవీంద్రభారతి, ఆగస్టు 22 ప్రభాతవార్త : మానవుడి జ్ఞానవికాసం, చరిత్రకందని నాటినుండే భారతీయ సాంస్కృతిక వైభవం ఆరంభమై ఫరిడవిల్లిందని, ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు మనిషి నిక్షిప్త నిద్రాణ్ణంగా ఉన్న శక్తియుక్తులకు పదునుపెట్టి సృజనాత్మకశక్తిని, వినూత్న ఆలోచనల్ని రేకెత్తించి ఉత్తేజ చైతన్యపరిచి సన్మార్గంలో జీవితాన్ని వికసింపజేస్తాయని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం జాతీయాధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య అన్నారు. ప్రతీఒక్కరూ నియమనిబ్ధతతో పనితనాన్ని, దేశభక్తిని, జాతీయతను అనుసరిస్తూ పిల్లలకూ నేర్పాలని పిలుపునిచ్చి, నిబద్ధత, కార్యదక్షత, వృతిపట్ల అంకితభావంతో పనిచేస్తున్న పోలీసులను అవార్డులతో సత్కరించడం స్ఫూర్తిదాయకమని భారతీయ సమాజంలోనున్న దోపిడి పీడన వివక్ష తొలగించాలని జీవితాంతం పోరాడిన గొప్ప వాగ్గేయ సాంస్కృతిక కళాకారుడు గద్దర్‌కు ఈ కార్యక్రమాన్ని అంకితమివ్వడం సబబుగా ఉందని నిర్వాహకులు ఆమని, బండారు సుబ్బారావులను అభినందించారు. సీల్‌వెల్ కార్పొరేషన్, గీతగోవిందగీతికలు, శృతిలయ ఆర్ట్స్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో దైవజ్ఞశర్మ సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆర్.కృష్ణయ్య విశిష్ట అతిథులు కోలేటి దామోదర్‌గుప్త, ఆమని, వై.విజయకుమార్, మహ్మద్‌రఫీ పాల్గొన్నారు.

## ఉద్యోగ భద్రత కల్పించేందుకు కృషి

**బిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షుడు జి.రాంబాబుయాదవ్**

చిక్కడపల్లి, ఆగస్టు 22 ప్రభాతవార్తం తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించేందుకు తనవంతు కృషి చేస్తానని బిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షుడు జి.రాంబాబుయాదవ్ హామీ ఇచ్చారు. బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో మిషన్ భగీరథ కార్మిక సంఘం(బిఆర్‌టియు అనుబంధం) రాష్ట్ర అధ్యక్షుడు మద్దెల రవి అధ్యక్షతన మంగళవారం జరిగిన సమావేశంలో పలు డిమాండ్లను ఆమోదించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కనీస వేతనాల సలహామండలి చైర్మన్ పి.నారాయణ, సభ్యులు శివశంకర్, శంకర్‌రెడ్డి, ఆటోవర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వేముల మారయ్య, మిషన్ భగీరథ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొమ్ము బుగ్గస్వామి, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల అధ్యక్షులు జిల్లెపల్లి బాబురావు, కొత్త వెంకన్నగౌడ్, జిల్లాల అధ్యక్షుడు, మిషన్‌భగీరథ కార్యవర్గసభ్యులు పాల్గొన్నారు.

# రూ.3292 కోట్లతో ఎల్‌బినగర్ నియోజకవర్గం అభివృద్ధి : బిఆర్ఎస్ మాజీ కార్పొరేటర్లు, నాయకులు

## - ప్రతిపక్షాలు ఎన్ని జిమ్మిక్కులు చేసినా మరోసారి సుధీర్‌రెడ్డిదే గెలుపు



సమావేశంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్లు, ఇతర నాయకులు

**సైదాబాద్, ఆగస్టు 22 ప్రభాతవార్త:** ఎల్‌బినగర్ నియో జకవర్గం అభివృద్ధి విషయంలో ఇతర నియోజకవర్గాలకు ఆదర్శంగా నిలుస్తున్నా ఇక్కడి ప్రతిపక్ష పార్టీలు మాత్రం కేవలం ఎమ్మెల్యేపై బురదజల్లుతూ ప్రజలను తప్పుదోవ పట్టించడానికి ప్రయత్నిస్తున్నాయని నియోజకవర్గానికి చెందిన మాజీ కార్పొరేటర్లు, బిఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. కర్మన్‌ఘాట్‌లో వారు విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇప్పటి వరకు దాదాపు రూ.3292 కోట్ల అభివృద్ధిపనులు జరిగాయని అన్నారు. ఎస్ఆర్‌డిపి ప్రాజెక్టు కింద ఎల్‌బినగర్‌లో రూ.658 కోట్లతో ఫ్లై ఓవర్‌లు, అండర్‌పాస్‌లు నిర్మించడం జరిగిందన్నారు. రూ.1200 కోట్ల వ్యయంతో 27 అంతస్తులతో వెయ్యి పడకల సామర్థ్యంతో దేశంలోనే ఎత్తైన ప్రభుత్వ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి గడ్డిఅన్నారం పండ్ల మార్కెట్ స్థలంలో నిర్మాణం జరుగుతుందన్నారు. రూ.120 కోట్ల వ్యయంతో ఎస్ఎన్‌డిపికింద ఎల్‌బినగర్‌లో వరదనీటి కాలువల నిర్మాణం చేపట్టం జరిగిందని, దీనివల్ల వరదముంపుసమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. డ్రైనేజీ సమస్యల పరిష్కారంలో భాగంగా రూ.80 కోట్ల వ్యయంతో ఓపెన్ డ్రెయిన్లనిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. ఆసియా ఖండంలోనే మరెక్కడా లేనివిధంగా ఫతుల్లాగూడలో రూ.25కోట్లతో అత్యాధునిక సౌకర్యాలతో, ఆధునిక హంగులతో సర్వమత స్మశాన వాటికను నిర్మించడం జరిగిందన్నారు. ఈ స్మశానవాటికలో సినిమా షూటింగ్‌లు జరుగుతున్నాయంటే, దీని నిర్మాణం ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. కామినేని ఫ్లైఓవర్ కింద రూ.4 కోట్లతో చేపడుతున్న ఆక్సిజన్ పార్కు త్వరలోనే అందుబాటులోకి రానుందన్నారు. సచివాలయ కాలనీ, రెడ్‌టాంక్ కాలనీలలో రూ.8 కోట్లతో స్విమ్మింగ్ పూల్స్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని, హస్తినాపురం జయకృష్ణ ఎన్‌క్లేవ్‌లో రూ.4కోట్లతో మరో స్విమ్మింగ్ అందుబాటులోకి రానుందన్నారు. నియోజకవర్గంలో ఇంటింటికి త్రాగునీటి కోసం రూ.100 కోట్లు ఖర్చు చేయడం జరిగిందన్నారు. రూ.60 కోట్లతో 14 థీమ్ పార్కులు ఏర్పాటు చేయడం జరిగిందని, రూ.200 కోట్లతో కాలనీలలో ఇంటర్నల్ రోడ్ల నిర్మాణ ం చేపట్టడం జరిగిందని, రూ.18 కోట్లతో సాహెబ్‌నగర్ ఆంజనేయ స్వామి దేవాలయాన్ని, రూ.15 కోట్లతో వీరన్నగుట్ట దేవాలయాన్ని అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. రూ.20 కోట్లతో ఆటోనగర్‌లో అత్యాధునిక బస్‌టెర్మినల్ నిర్మాణం జరుగనుందని,అయితే దీనిపై కాంగ్రెస్, బిజెపి నాయకులు కోర్టులో కేసులు వేయడంతో పనులు ఆలస్యమవుతున్నాయన్నారు. రూ.15కోట్లతో ఫతుల్లాగూడలో జంతువుల సంరక్షణకోసం అధునాతనంగా ఎనిమల్ కేర్ సెంటర్‌ను ఏర్పాటు, రూ.2కోట్లతో ఎనిమల్ క్రిమిటోరియం ఏర్పాటు చేయడం జరిగిందని, ఇలాంటివి బొంబాయి, బెంగుళూరు, హైద్రాబాద్‌లో మాత్రమే ఉన్నాయన్నారు. రూ.300కోట్లతో సిఆర్ఎంపి కింద మెయిన్ రోడ్స్‌ను వేయడం జరిగిందన్నారు. రూ.8కోట్లతో హస్తినాపురం, మన్సూరాబాద్‌డివిజన్లలో సిటిపి సెకండరీ కలెక్షన్ పాయింట్స్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని, రూ.10 కోట్లతో నియోజకవర్గంలోని చెరువుల సుందరీకణ చేపట్టడం జరిగిందని, రూ.4కోట్లతో నాగోల్‌నుంచి మందమల్లమ్మ చౌరస్తావరకు సైకిల్‌ట్రాక్, పాద చారుల బాట నిర్మాణం చేపట్టనున్నారని, రూ.15కోట్లతో నాగోలునుంచి ఫతుల్లాగూడ మీదుగా ఫీర్జాదిగూడ వరకు లింకు రోడ్డు నిర్మాణం చేపట్టడం జరిగిందని, రూ.7 కోట్ల వ్యయంతో 79 కాలనీలలో 1656 సిసి కెమరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రూ.150 కోట్లతో వివిధ డివిజన్‌లలో యుజిడి నిర్మాణం చేపట్టడం జరిగిందని, రూ.4 కోట్లతో కరెంటు పోల్స్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని, రూ.24 కోట్లతో 12 స్పోర్ట్స్ కోర్టులు నిర్మించడం జరిగిందని, 2 కోట్లతో ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు చేయడం జరిగిందని, 15కోట్లతో వివిధ డివిజన్‌లలో కమ్యూనిటీహాల్స్ నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలతో నాలుగువేల కుటుంబాలకు రూ.40 కోట్లు అందజేయడం జరిగిందన్నారు. అర్బన్‌లేక్స్‌కు రాష్ట్రంలోనే మొదటిసారిగా గేట్స్‌ను ఏర్పాటు చేసిన ఘనత సుధీర్‌రెడ్డిదేనని అన్నారు. ఎల్‌బినగర్‌ను అభివృద్ధి చేసి చూపించిన ఘనత ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డికే దక్కుతుందన్నారు. కాంగ్రెస్,బిజెపి నాయకులు ఎల్‌బినగర్‌లో కుమ్మక్కయి ఎమ్మెల్యేపై నిరాధార, అనవసరమైన విమర్శలు, ఆరోపణలు చేయడం మానుకోవాలన్నారు. గత మూడేళ్లలో బిజెపి కార్పొరేటర్లు డివిజన్లలో చేసిన అభివృద్ధిని చెప్పాలన్నారు. కాంగ్రెస్, బిజెపి నాయకులు ప్రకటనలు, డివిజన్‌కే పరిమితమవడంతో వారికి నియోజకవర్గంలో జరిగే అభివృద్ధి కనిపించడం లేదన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు ముద్రబోయిన శ్రీనివాసరావు, కొప్పుల విఠల్‌రెడ్డి, సామ తిరుమల్‌రెడ్డి, జి.వి.సాగర్‌రెడ్డి, చెరుకు సంగీత, జిట్ట రాజశేఖర్‌రెడ్డి, భవాని ప్రవీణ్, పద్మానాయక్, నాయకులు గజ్జెల మధుసూధన్‌రెడ్డి, నల్ల రఘుమారెడ్డి, ఆయా డివిజన్‌ల బిఆర్ఎస్ అధ్యక్షులు ముదుపు రాజిరెడ్డి, వరప్రసాద్ రెడ్డి, సత్యంచారి, లింగాల రాహుల్‌గౌడ్, చిరంజీవి, సిహెచ్.శ్రీధర్‌గౌడ్, జక్కిడి మల్లారెడ్డి, తోట మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదరించండి..అభివృద్ధి చేసి చూపిస్తా..! : ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి



సమావేశంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ గీత

**ఉప్పల్, ఆగస్టు 22 ప్రభాతవార్త :** ఉప్పల్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం చిలుకానగర్ వార్డు కార్యాలయంలో కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. అనంతరం జరిగిన సమావేశంలో లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సిఎం కెసిఆర్ అన్ని విధాలుగా ఆలోచించి పార్టీ అభ్యర్థిగా ఎంపిక చేశారని, బిఎల్ఆర్ ట్రస్ట్ ద్వారా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. పార్టీ విధేయుడిగా ఉంటూ పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేశామని, సిఎం కెసిఆర్, మంత్రులు కేటీఆర్,హరీష్‌రావు ఆదరించి పార్టీ అభ్యర్థిగా నియమించారని తెలిపారు. నియోజకవర్గంలో అందరికి కలుపుకుని పోతానని, ఉప్పల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలాగా కాపాడుకుంటామని తెలిపారు. నియోజకవర్గం అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బన్నాల ప్రవీణ్, పలువురు డివిజన్ కమిటి నేతలు, అనుబంధ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## యుద్ధ ప్రాతిపదికన పెండింగ్ పనులు పూర్తి చేయాలి : ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

**ఎల్.బి.నగర్, ఆగస్టు 22 ప్రభాతవార్త:** నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ఆదేశించారు. నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న స్టామ్‌వాటర్ డ్రైన్స్‌పనులు, బాక్స్‌డ్రైన్స్, రోడ్లు తదితర పనులపై అధికారులు, కాంట్రాక్టర్లతో మంగళవారం ఎమ్మెల్యే నివాసంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పనులు ఆలస్యం కావడం పట్ల అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. చేసిన పనులకు సంబంధించిన బిల్లులు ఆలస్యంగా వచ్చేవని, ఇప్పుడు బిల్స్ త్వరగా వస్తాయన్నారు. బిల్లు పెండింగ్లో ఉంటే త్వరలోనే ఇప్పిస్తామని ఇకనైనా ఎక్కువ సిబ్బందిని నియమించి పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. నూతన వరదనీటి కాలువ పనులు పూర్తి అయితే నియోజకవర్గ పరిధిలోని ఏ ఒక్క కాలనీ ముంపుకు గురికాదని, పెద్దసమస్య పరిష్కారం అవుతుందని తెలిపారు. అభివృద్ధి పనులలో వివిధ విభాగాల అధికారులు సమన్వయంతో పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు. కాలనీలకు మంజూరైన కమ్యూనిటీహాల్స్, రోడ్స్, డ్రైన్స్ పనుల మీద ప్రతిరోజు సమీక్ష చేసుకుంటూ పనులు చేయాలని ఆదేశించారు. బాక్స్‌డ్రైన్స్ పనుల నేపథ్యంలో ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కార్యక్రమంలో ఈఈ కోటేశ్వర రావు, డిఈలు రఫీ, కనకయ్య, ఏఈలు హేము, సురేష్, ప్రజ్ఞ, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ జెండా ఎగురవేస్తాం : హోంమంత్రి



హోంమంత్రి మహమూద్ అలీని కలిసిన అజిత్‌రెడ్డి తదితరులు

**మలక్‌పేట, ఆగస్టు 22 ప్రభాతవార్త:** రాష్ట్రంలో మూడవసారి బిఆర్ఎస్ జెండా ఎగురవేస్తామని, మరల కెసిఆర్ ముఖ్యంత్రి అవుతారని రాష్ట్ర హోంమంత్రి మహమూద్ అలీ పేర్కొన్నారు. మలక్‌పేట నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థిగా ఎంపికైన తీగల అజిత్‌రెడ్డి నాయకులు, కార్యర్తలతో కలిసి హోంమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా హోంమంత్రి మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమంకోసం సిఎం కెసిఆర్ ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మాజీ కార్పొరేటర్ తీగల సునరితారెడ్డి, డివిజన్ అధ్యక్షుడు చల్లూరి రఘునందన్‌రెడ్డి, గౌర శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి తలసాని విజయం ఖాయం: జిన్నారం

**ఎల్.బి.నగర్, ఆగస్టు 22 ప్రభాతవార్త:** రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ రానున్న శాసనసభ ఎన్నికలలో ఘనవిజయం సాధించడం ఖాయమని చైతన్యపురి డివిజన్ మాజీ కార్పొరేటర్ జిన్నారం విట్టల్ రెడ్డి పేర్కొన్నారు. సనత్‌నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మంత్రి శ్రీనివాస్ యాదవ్‌ను సిఎం కేసీఆర్ ప్రకటించిన సందర్భంగా మంత్రిని మంగళవారం రాష్ట్ర సచివాలయంలో కలసి పూలమాలవేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గండి కృష్ణా యాదవ్, నాయకులు గట్టు శ్రీనివాస్, రమణ రెడ్డి, నరహరి, వీరన్న యాదవ్ పాల్గొన్నారు.

## సబితారెడ్డి సమక్షంలో జిల్లా బిజెపి మహిళా మోర్చా కార్యదర్శి అనితానాయక్ బిఆర్ఎస్‌లో చేరిక



అనితానాయక్‌కు గులాబి కండువా వేసిన మంత్రి సబితాఇంద్రారెడ్డి

**సరూర్‌నగర్, ఆగస్టు 22 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గానికి చెందిన రంగారెడ్డి జిల్లా బిజెపి మహిళామోర్చా కార్యదర్శి అనితానాయక్ మంగళవారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. మంగళవారం ఆమె రాష్ట్ర విద్యాశాఖ మంత్రి, బిఆర్ఎస్ నియోజకవర్గ అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో పలువురితో కలిసి గులాబి గూట్లో చేరారు. ఈ సందర్భంగా సబితారెడ్డి అనితా నాయక్‌కు పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పార్టీలో సముచిత న్యాయం కల్పిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మీర్‌పేట్ కార్పొరేషన్ బిఆర్ఎస్ మహిళాధ్యక్షురాలు పద్మారెడ్డి, జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ పంతంగి మాధవి వెంకటేశ్వరరావు, కార్పొరేటర్లు సిద్దాల లావణ్య బీరప్ప, గజ్జెల రాంచందర్, సుర్వి లతశేఖర్‌గౌడ్, పార్టీ అధ్యక్షులు అర్కల కామేష్‌రెడ్డి, దిండు భూపేష్‌గౌడ్ పాల్గొన్నారు.

## మంత్రి హరీష్‌రావుకు ఎమ్మెల్యే మైనంపల్లి బహిరంగ క్షమాపణలు చెప్పాలి : పూజల

**మలక్‌పేట, ఆగస్టు 22 ప్రభాతవార్త:** మంత్రి హరీష్‌రావుపై అసంబద్ధ వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు వెంటనే బహిరంగ క్షమాపణలు చెప్పాలని బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు హరీష్ అన్న సేన నాయకుడు పూజల శ్రీనివాస్ డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా మలక్‌పేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నితంరతం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తూ అభివృద్ధే ధ్యేయంగా మంత్రి హరీష్‌రావు పని చేస్తున్నారని పేర్కొన్నారు. మంత్రి హరీష్‌రావు నిత్య కృషీవలుడని, ఆయన ప్రభంజనాన్ని మైనంపల్లి, ఆయన కుమారుడు తట్టుకోలేరని వెంటనే మంత్రి హరీష్‌రావుకు క్షమాపణలు చెప్పాలని లేనిపక్షంలో వారిని రోడ్లపై తిరగనివ్వమని హెచ్చరించారు.

## ఉప్పల్‌లో ఓటరు ముసాయిదా జాబితా విడుదల

**ఉప్పల్, ఆగస్టు 22 ప్రభాతవార్త :** ఉప్పల్ నియోజకవర్గంలో కొత్త ఓటర్ల జాబితాను మంగళవారం డిసి శ్రీనివాసు విడుదల చేశారు. ఉప్పల్ నియోజకవర్గం పరిధిలో ఉప్పల్, కాప్రా సర్కిల్ పరిధి ఉన్నాయి. కాప్రా సర్కిల్‌లో మొత్తం 236 పోలింగ్ స్టేషన్లు ఉండగా, పురుషులు 151887 మంది ఉన్నారు. మహిళలు 140154, ఇతరులు 19 ఉన్నారు. కాప్రాలో మొత్తం 292060 మంది ఓటర్లు ఉన్నట్లు డిసి శ్రీనివాసు తెలిపారు. అదే విధంగా ఉప్పల్ సర్కిల్‌లో 171 పోలింగ్ స్టేషన్లు ఉండగా, పురుషులు 107963 మంది ఉండగా,మహిళలు 98839 మంది ఉన్నారు. ఇతరులు 15 మంది ఉన్నట్లు డిప్యూటి కమిషనర్ తెలిపారు. నియోజకవర్గంలో మొత్తం 498877 మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. కొత్తగా తిరిగి మరోసారి ఓటు నమోదు చేసుకునే అవకాశం ఉందని డిసి శ్రీనివాసు తెలిపారు. ఓటు నమోదు, చిరునామా మార్పులు సరిచేసుకోవచ్చని తెలిపారు.

## 45 అడుగుల వినాయకుడికి పూజలు : కార్పొరేటర్ నాయికోటి పవన్‌కుమార్

**ఎల్.బి.నగర్, ఆగస్టు 22 ప్రభాతవార్త:** పూర్తిగా మట్టితో ఏర్పాటుచేస్తున్న 45 అడుగుల వినాయకుడి విగ్రహ తయారీకి మంగళవారం పూజా కార్యక్రమంతో శ్రీకారం చుట్టారు. కొత్తపేట డివిజన్ బాలాజీనగర్‌కాలనీలో తిరంగా యూత్ అసోసియేషన్ అధ్వర్యంలో 45 అడుగుల మట్టి వినాయకుడు ప్రారంభోత్సవం పూజ కార్యక్రమానికి డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్‌కుమార్ పాల్గొని పూజలు నిర్వహించారు. విగ్రహ తయారీలో ఎటువంటి కాలుష్య వస్తువులు లేకుండా కేవలం మట్టితోనే తయారు చేయడం అభినందనీయమని కార్పొరేటర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొత్త తిరుమల, వెంకట్‌రెడ్డి, సాయి, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 25 నుంచి స్వామివారి బ్రహ్మోత్సవాలు



బ్రహ్మోత్స వాలను బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న ఆలయ ధర్మకర్తలు తదితరులు

**మల్కాజిగిరి, ఆగస్టు 22 ప్రభాతవార్త:** ఆనంద్‌బాగ్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఈ నెల 25 నుంచి 29 వరకు స్వామి వారి వార్షిక బ్రహ్మోత్స వాలు జరగనున్నాయని భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఆలయం కార్యనిర్వాణాధికారి ఎబి.రవీంద్రరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 25నుంచి 29వరకు జరిగే స్వామివారి వార్షిక బ్రహ్మోత్స వాలు, పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తున్నామని ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు ముడుంబై వేంకటరమణాచార్యులు, అర్చకులు వెంకటరమణాచార్యులు, మాజీ చైర్మన్లు ఉమేష్‌సింగ్, రాందాస్ సంతోష్, మాజీ ధర్మకర్తలు పి.గణేష్, రవీందర్, ఆలాపన, తదితరులు పాల్గొన్నారు.

## సుధీర్‌రెడ్డికి బీఆర్ఎస్ శ్రేణుల శుభాకాంక్షలు



ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిని సత్కరిస్తున్న నాయకులు

**హయత్‌నగర్, ఆగస్టు 22 ప్రభాతవార్త:** రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎల్.బి.నగర్ నియోజకవర్గ అభ్యర్థిగా దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పేరును ప్రకటించడంపై బీఆర్ఎస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. ఈమేరకు పార్టీ హయత్‌నగర్ డివిజన్ కమిటీ అధ్యక్షుడు చెన్నగోని శ్రీధర్‌గౌడ్ ఆధ్వర్యంలో నాయకులు హయత్‌నగర్‌లో జాతీయ రహదారిపై అంబేద్కర్ విగ్రహం వద్ద బాణాసంచ కాల్చి, మిఠాయిలు పంపిణీ చేసి సంబురాలు చేసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్‌కు తరళివెళ్లి సుధీర్‌రెడ్డిని గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీధర్‌గౌడ్ మాట్లాడుతూ... సుధీర్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, తద్వారా కేసీఆర్, కేటీఆర్ ఆశిస్సులతో ఎల్.బి.నగర్ నియోజకవర్గం మరింతగా అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు బోడబిక్షపతి, నక్క రవీందర్‌గౌడ్, మల్లీశ్వరి, పౌరందరమేష్, ద్యాగల రాకేష్‌కుమార్, స్కైలాబ్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డికి నియోజకవర్గ బిఆర్ఎస్ టికెట్ ఖరారుతో సంబరాలు



ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిని సన్మానిస్తున్న తోట మహేష్ యాదవ్ తదితరులు

**ఎల్.బి.నగర్, ఆగస్టు 22 ప్రభాతవార్త:** ఎల్బీనగర్ నియోజకవర్గం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నానని అందుకు నియోజకవర్గ ప్రజలు కూడా తన వెంట ఉన్నారని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఎల్బీనగర్ నియోజకవర్గం టికెట్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డికి ఖరారు చేస్తూ సిఎం కేసీఆర్ ప్రకటన చేయడంతో నియోజకవర్గ పరిధిలోని పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా తాను అహర్నిశలు కృషి చేస్తున్నానని పేర్కొన్నారు. 24 గంటలు నియోజకవర్గంలోనే ఉంటూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళుతున్నామన్నారు. గత ఎన్నికలలో నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో తాను సఫలీకృతమయ్యామని పేర్కొన్నారు. అభివృద్ధి తన మంత్రమని, ప్రజలు తన వెంటే ఉండి రానున్న ఎన్నికల్లో మరోసారి ఆశీర్వదిస్తారని ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

## పేద వధువుకు పుస్తె మెట్టెలు విరాళం : ఉప్పల

**ఎల్.బి.నగర్, ఆగస్టు 22 ప్రభాతవార్త:** ఉప్పల ఫౌండేషన్ ఆధ్వర్యంలో వికలాంగ పేదింటి అమ్మాయి పెళ్లికి పుస్తెమెట్టెలు, చీర, గాజులు విరాళంగా అందజేశారు. సికింద్రాబాద్ చిలకలగూడకి చెందిన వికలాంగురాలు గస్కంటి జ్యోతి సుదర్శన్‌ల కూతురు హిమబిందు వివాహం కోసం మంగళవారం నాగోల్‌లోని ఉప్పల శ్రీనివాస్‌గుప్త క్యాంప్ కార్యాలయంలో తమ ఆర్థిక పరిస్థితి బాగాలేదని తెలుసుకున్న వెంటనే వారికి ఉప్పల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త పుస్తెమెట్టెలు, చీర, గాజులు విరాళంగా అందజేశారు.

## భారీ మెజార్టీతో మంత్రి సబిత విజయం



మంత్రి సబితను సన్మానిస్తున్న ఎమ్మెల్సీ దయానంద్‌గుప్తా

**ఎల్.బి.నగర్, ఆగస్టు 22 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీఅభ్యర్థిగా మంత్రి సబితాఇంద్రారెడ్డిని ప్రకటించడంపట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. సవిత ఇంద్రారెడ్డికి టికెట్ కేటాయించడం శుభపరిణామం అని మహేశ్వరం నియోజకవర్గంలో భారీ మెజార్టీతో సబితా ఇంద్రారెడ్డి ఘన విజయం సాధిస్తుందని ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్‌గుప్తా పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సబితాఇంద్రారెడ్డిని మంగళవారం ఎమ్మెల్సీ దయానంద్‌గుప్తా శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకుడు రిషి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిని అధికారంలోకి తెచ్చేందుకు కృషి

**రామంతాపూర్, ఆగస్టు 22 ప్రభాతవార్త :** తెలంగాణలో బిజెపి బలంగా ఉందని, పార్టీని గెలిపించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని అస్సాం, లఖింపూర్ ఎమ్మెల్యే మనబ్‌డేఖ పేర్కొన్నారు. ఈ మేరకు హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన ఆధ్వర్యంలో సంస్థాగత ఎన్నికల సమావేశం నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మన్‌బ్‌డేఖ మాట్లాడుతూ హబ్సిగూడలో బిజెపి బలంగా ఉందని, బూత్ కమిటిలు వేసుకుని ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని సూచించారు. రాబోయే ఎన్నికల్లో పార్టీని అధికారంలోకి తీసుకుని వచ్చేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. ప్రధాని మోడీ చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దేవసాని బాలచందర్, చింతోజు శ్రీనివాసాచారి, తిండేరు హనుమంతరావు, చెల్లోజు ఎల్లాచారి, ప్రవీణ్, సుమన్‌రావు, సంజయ్‌పటేల్, వెకన్నగౌడ్, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో మైనారిటీ కాంగ్రెస్ నాయకుల చేరిక

**సరూర్‌నగర్, ఆగస్టు 22 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గం జల్‌పల్లి మున్సిపాలిటీలోని షాహిన్‌నగర్, ఉస్మాన్‌నగర్‌లకు చెందిన పలువురు మైనారిటీ కాంగ్రెస్ సానుభూతిపరులు మంగళవారం బిఆర్ఎస్‌లో చేరారు. స్థానికులైన సయ్యద్ జావేద్, షేక్ ఫక్రుద్దీన్, షేక్ సల్మాన్ తదితరులు జల్‌పల్లి మున్సిపాలిటీ బిఆర్ఎస్ అధ్యక్షుడు ఇక్బాల్ బిన్ ఖలీఫా, సీనియర్ నాయకుడు ఎంఎ హుస్సేన్‌ల ఆధ్వర్యంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ గూటికి చేరారు. ఈ సందర్భంగా ఆమె పార్టీలో చేరిన వారికి గులాబి కండువాలు వేసి ఆహ్వానించారు.

## సీనియర్ సిటిజన్స్‌కు చేయూతనివ్వాలి




కార్యక్రమంలో మాట్లాడుతున్న జడ్జి సల్మాఫాతిమా తదితరులు

**వనస్థలిపురం, ఆగస్టు 22 ప్రభాతవార్త:** సీనియర్ సిటిజన్స్‌కు చేయూత ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందదని హయత్‌నగర్ 14వ అడిషనల్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి సల్మాఫాతిమా పేర్కొన్నారు. బిఎన్‌రెడ్డినగర్ డివిజన్‌లోని వివేకానందనగర్‌లోని స్పందన వృద్ధాశ్రమంలో వరల్డ్ సీనియర్ సిటిజన్స్‌దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా వనస్థలిపురం ఇన్‌స్పెక్టర్ జలంధర్‌రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వేణుగోపాల్‌తో కలిసి జడ్జి సల్మాఫాతిమా వృద్ధులకు పండ్లు, బియ్యం పంపిణీ చేసారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వృద్ధులను బాగా చూసుకోవాల్సిన బాధ్యత పిల్లలపై ఉందన్నారు. వృద్ధుల హక్కులను భంగా కలిగిస్తే కఠిన శిక్షలు ఉంటాయన్నారు.

## బిఆర్ఎస్ పాలనలో మహిళలకు రక్షణకు లేదు: టిపిసిసి అధికార ప్రతినిధి సంధ్యారెడ్డి

**సరూర్‌నగర్, ఆగస్టు 22 ప్రభాతవార్త:** నందనవనంలో మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడి నిందితులను కఠినంగా శిక్షించాలని తెలంగాణ పిసిసి అధికార ప్రతినిధి బొజ్జ సంధ్యారెడ్డి బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మైనర్ బాలికపై అత్యాచారాన్ని ఖండించిన ఆమె మంగళవారం నందనవనంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరిగిన ధర్నాకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిఆర్ఎస్ పాలనలో మహిళలపై అత్యాచారాలు ఎక్కువయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. డ్రగ్స్,గంజాయి, బెల్టు షాపుల నియంత్రణలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు.కాగా ధర్నా చేస్తున్న సంధ్యారెడ్డిని పోలీసులు అరెస్టు చేసి అబ్దుల్లాపూర్‌మెట్ పిఎస్‌కు తరలించారు.

## పోల్కమ్మ చెరువు ఎఫ్‌టిఎల్ పరిధిలో అక్రమంగా వేస్తున్న రోడ్డు తొలగించాలి

**తుర్కయాంజాల్, ఆగస్టు 22 ప్రభాతవార్త:** అబ్దుల్లాపూర్ మెట్టు మండలం తారామతిపేట పోల్కమ్మ చెరువు ఎఫ్‌టిఎల్ పరిధిలో అక్రమంగా వేస్తున్న రోడ్డు వెంటనే ఆపివేసి వేసిన రోడ్డును తొలగించి వారి పైన చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం ఆర్డీఓకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా సిపిఎం కార్యదర్శి పగడాల యాదయ్య, మండల కార్యదర్శి ఏర్పుల నరసింహ మాట్లాడుతూ మండలంలో ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు, రియల్టర్ల చేతుల్లో కబ్జాలకు గురవుతున్నాయని ఇరిగేషన్ అధికారులు డబ్బులకు ఆశపడి ఎఫ్‌టిఎల్ హద్దు రాళ్లను మార్చి పర్మిషన్లు ఇస్తున్నారని పేర్కొన్నారు. దీంతో చెరువులు, కుంటలు, వాగులను అధికారులు, ప్రజా ప్రతినిధులు వ్యాపారస్తులతో కుమ్మకై ఈ తతంగం చేస్తున్నారని అన్నారు. వెంటనే పోల్కమ్మచెరువులో వేస్తున్న రోడ్డుని తొలగించకపోతే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శంకర్, శివ బాబు, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజల ఆకాంక్షను నెరవేర్చింది కాంగ్రెస్ పార్టీయే : నందికంటి శ్రీధర్..



కాలనీ నేస్తం కాంగ్రెస్ హస్తం కార్యక్రమంలో నందికంటి శ్రీధర్..

**నేరేడ్‌మెట్, ఆగస్టు 22 ప్రభాతవార్త:** తెలంంగాణరాష్ట్రం సోనియాగాంధీ వల్లనే సిద్ధించిందని మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నందికంటి శ్రీధర్ పేర్కొన్నారు. కాలనీ నేస్తం – కాంగ్రెస్ హస్తం కార్యక్రమంలో భాగంగా వినాయక్‌నగర్ డివిజన్ పరిధిలోని గౌరీశంకర్ అపార్టుమెంటు, తదితర ప్రాంతాల్లో పాదయాత్రను నిర్వహించి ప్రజలు ఎదుర్కుంటున్న సమసస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తుందన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని భారీ మెజార్టీతో గెలిపిస్తే సమస్యలను వెంటనే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేష్ యాదవ్, రామ్‌చందర్, శ్రీనివాస్, గిరి యాదవ్, బాలక్రిష్ణ, ఆశ, కీర్తి, గణేష్, హనుమంతు, సిహెచ్ యాదగిరి, వెంకటేష్, సత్యనారాయణ, సంజీవ, సానాది శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికుల ధర్నాకు టిడిపి మద్దతు

**ఉప్పల్, ఆగస్టు 22 ప్రభాతవార్త :** గ్రేటర్‌లో కాంట్రాక్ట్ పారిశుధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించాలని టిడిపి మల్కాజిగిరి పార్లమెంట్ అధ్యక్షుడు కందికంటి అశోక్‌కుమార్‌గౌడ్ పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఉప్పల్ సర్కిల్ కార్యాలయంముందు ధర్నా చేస్తున్న పారిశుధ్య కార్మికుల దీక్షకు పలువురు టిడిపి నేతలు మద్దతు ప్రకటించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో కందికంటి అశోక్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందన్నారు. గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందన్నారు. కార్మికులకు టిడిపి మద్దతు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు తిక్క ప్రకాష్, కల్లూరి వేణు, పబ్బతి శేఖర్‌రెడ్డి, డా.అశోక్, మౌలాలి, హేమంత్‌గౌడ్, కె.గిరిబాబు, దాన్ బిక్షపతి, శివ, ఇమామ్, రమేష్, లక్ష్మి, వినోషమ్మ తదితరులు పాల్గొన్నారు.

## టికెట్ దరఖాస్తు కోసం తరలిన దండెం

**హయత్‌నగర్, ఆగస్టు 22 ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ టికెట్‌ను ఆశిస్తున్న టీపీసీసీ ప్రచార కమిటీ కార్యనిర్వాహక సభ్యులు దాండెం రాంరెడ్డి మంగళవారం పెద్దఅంబర్‌పేటలోని బోనమ్మ ఆలయాన్ని సందర్శించి పూజలు నిర్వహించి ర్యాలీతో దరఖాస్తు చేయడానికి గాంధీ భవన్‌కు తరలివెళ్లారు. ఈ సందర్భంగా రాంరెడ్డి మాట్లాడుతూ నిత్యం ప్రజలతో మమేకమై బీఆర్ఎస్ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేశానని పార్టీ తనకు తప్పకుండా టికెట్ ఇస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.